ప్రజాశక్తి

మంగళవారం 1 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వాడీవేడిగా గుంటూరు కౌన్సిల్ భేటీ

- అధికారులపై ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల ధ్వజం
- పారిశుధ్యం అధ్వానంగా ఉందని విమర్శలు
- మీరే బాధ్యత తీసుకోండని ఎమ్మెల్యే మాధవికి మేయర్ సూచన
- ఎవరి పని వారు చేయాలన్న ఎమ్మెల్సీ ఏసురత్నం

మాట్లాడుతున్న కార్పొరేటర్లు.. సమాధానమిస్తున్న మేయర్ రవీంద్ర (ఇన్‌సెట్)

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన గుంటూరు నగర పాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం సోమవారం అత్యంత వాడీవేడిగా కొనసాగింది. అధికారుల తీరుపై అధికార, ప్రతిపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా అధికారుల్లో మార్పు రాలేదని టిడిపి సభ్యులు ధ్వజమెత్తారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని విరుచుకుపడ్డారు. అధికారుల తీరుపై ఎమ్మెల్యే గళ్లా మాధవి మండిపడ్డారు. తాము అడిగిన ప్రశ్నలకు వారిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని, దాటవేత ధోరణి సరికాదని అన్నారు. గతంలో తానూ హోర్డింగ్‌లు, ఎల్ఈడి డిస్‌ప్లే ఏర్పాటు విషయంలో అడిగిన ప్రశ్నకు సంబంధం లేకుండా సమాధానం ఇస్తున్నారని, యాడ్ ఏజన్సీలు కోట్లాది రూపాయలు కార్పొరేషన్‌కు చెల్లించకపోయినా చర్యలు లేవని అన్నారు. కార్పొరేషన్ అధికారులు సూచించిన ప్రమాణాలు పాటిస్తున్నారా ? లేదా ? అనేది కమిషనర్, మేయర్ పరిశీలించాలన్నారు. ఖాళీ స్థలాల విషయంలో అనేక సార్లు కార్పొరేషన్, కమిషనర్ దృష్టికి తానూ తెచ్చినా చర్యల్లేవన్నారు. ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపిస్తున్నాయని, వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించినా కూడా సిబ్బంది పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లచెరువు, సాయి ఆదిత్య స్కూల్ ప్రాంతాలతో పాటు పలుచోట్ల అర్ధాంతరంగా నిలిచిన 2లో

నిరసనలపై ఆంక్షలు

అనుమతి తీసుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్‌లు నిర్వహించాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్‌లు నిర్వహించాలనుకునే రాజకీయ పార్టీలు వారు, మత సంస్థలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మరే 2లో

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తే అడ్డుకోండి

అండగా ఉంటామని ప్రజలకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మీ ఇంటికున్న విద్యుత్ మీటర్‌ను తొలగించి అదాని కంపెనీ స్మార్ట్ మీటర్‌ను బిగించడానికి వస్తున్న సిబ్బందిని అడ్డుకోవాలని, అందుకుగాను మీకు సిపిఎం అండగా ఉంటుందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక పుతుంబాక భవన్‌లో సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ ప్రచురించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచితే ఆ ప్రభుత్వాన్ని 'బాదుడే బాదుడు' అని ఊదరగొట్టిన అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తాము అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీల రూపంలో ప్రజలపై భారం వేసిందని అన్నారు. బడా కంపెనీల లాభాలు, అధినేతల జేబులు నింపుకోవడం కోసం ప్రజలపై విద్యుత్ బిల్లులు ఎక్కువగా వేస్తున్నారని విమర్శించారు. షాపులు, పరిశ్రమలకు యూనిట్‌కు ఆరు పైసలున్న విద్యుత్ సుంఖాన్ని రూపాయి పెంచారని అన్నారు. ఇళ్లకు స్మార్ట్ 2లో

ఆహ్వానము

DOCTOR'S DAY

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే సందర్భంగా

వైద్యరంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

మరియు

ఉచిత వైద్య శిబిరం

వేదిక : మోరియా హైస్కూల్, పట్టాభిపురం, 1వ లైను, గుంటూరు.

తేది : ది.1-7-2025 మంగళవారం ఉదయం 9 గంటలకు

సభాధ్యక్షులు :

శ్రీమతి బి.సుధాకిరణ్, ప్రజాశక్తి జిల్లా కన్వీనర్, గుంటూరు.

వైద్య శిబిరం ప్రారంభకులు :

శ్రీమతి గళ్లా మాధవి గారు, శాసనసభ్యురాలు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం

ఆత్మీయ అతిథులు :

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు గారు, మాజీ ఎమ్మెల్సీ

డాక్టర్ రమణ ఎస్.ఎస్.వి. గారు, గుంటూరు ప్రభుత్వవైద్యశాల సూపరింటెండెంట్

డాక్టర్ పి. విజయ గారు, న్యూరాలజిస్ట్, ప్రెసిడెంట్ ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, డైరెక్టర్ అంకినీడు స్ట్రోక్ సెంటర్, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, గుంటూరు.

డాక్టర్ ఎన్.వి.సుందరాచారి గారు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్

డాక్టర్ కె.వి.ఎస్.సాయిప్రసాద్ గారు, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ మరియు గౌరవ అధ్యక్షులు, ప్రజారోగ్య వేదిక, ఆంధ్రప్రదేశ్

డాక్టర్ యు.అరుణ కుమారి గారు, జి.జి.హెచ్. న్యూరాలజి డిపార్ట్‌మెంట్ హెడ్

శ్రీ పాశం రామారావు గారు, గుర్రం జాషువ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ

శ్రీ కె.నళినీకాంత్ గారు, సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి

శ్రీ ఎ.వి.డి.శర్మ గారు, ప్రజాశక్తి జిల్లా ప్రతినిధి, గుంటూరు

శ్రీ చుక్కా శంకరరావు గారు, ప్రజాశక్తి జిల్లా ఇన్‌చార్జి, గుంటూరు

శ్రీ కానాల సుధీర్ గారు, ప్రజాశక్తి గుంటూరు సిటీ ఇన్‌చార్జి

- ప్రజాశక్తి సాహితీ సంస్థ, గుంటూరుజిల్లా.

ఆహ్వానము

National Doctors' Day

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

మరియు

వైద్యరంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

వేదిక : పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం - సత్తెనపల్లి

తేది : ది.1-7-2025 మంగళవారం ఉదయం 9 గంటలకు

వైద్య శిబిరం ప్రారంభకులు : శ్రీ పి.అరుణ్ బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్

వైద్యరంగం ప్రత్యేక సంచిక ఆవిష్కరణ : శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి

సభాధ్యక్షులు : శ్రీ చుక్కా శంకరరావు, ప్రజాశక్తి జిల్లా ఇన్‌చార్జి, గుంటూరు.

విశిష్ట అతిధులు : డా॥ బి.రవి - జిల్లా వైద్య శాఖాధికారి, పల్నాడు జిల్లా.

శ్రీ ఎం.హనుమంతరావు - డి.ఎస్.పి., సత్తెనపల్లి

శ్రీ ఎన్. ఆనంద్‌కుమార్ - మున్సిపల్ కమీషనర్, సత్తెనపల్లి

ఆత్మీయ అతిధులు

శ్రీ గుంటూరు విజయ్‌కుమార్, పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్

శ్రీ పొట్టి సూర్యప్రకాశరావు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్

శ్రీమతి బి.సుధాకిరణ్, 'ప్రజాశక్తి' జిల్లా కన్వీనర్, గుంటూరు

శ్రీ శ్రీ నీరుకొండ కృష్ణ, 'ప్రజాశక్తి' పల్నాడు జిల్లా ఇన్‌చార్జి

వైద్య శిబిరంలో పాల్గొనే ప్రముఖ డాక్టర్లు

డా॥ యం.గోపినాయక్, M.B.B.S., D.P.H.
జనరల్ మరియు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు

డా॥ సింగరాజు సాయికృష్ణ, M.D., పల్మనాలజీ
ఊపిరితిత్తుల వైద్య నిపుణులు

డా॥ పి.షకీల శ్రీధర్, M.D.
గైనకాలజిస్ట్

డా॥ తడవర్తి నాగశ్రీ విద్య,
షుగరు మరియు జనరల్ వైద్య నిపుణులు

డా॥ పాపయ్య - డా॥ మల్లేష్,
ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్, కంటి విభాగం

డా॥ ఆస్టర్ రమేష్ హాస్పటల్స్, గుంటూరు
గుండె విభాగం

డా॥ యర్రా బాలనరసింహారావు,
దంత వైద్య నిపుణులు

డాఎస్.రఘునాధ్
ఇంప్లాంట్ స్పెషలిస్ట్ మరియు దంతవైద్య నిపుణులు

కొనాక్ డయాగ్నోస్టిక్ సెంటర్
షుగరు, బిపి పరీక్షలు చేయబడును

ప్రతి అక్షరం ప్రజల పక్షం - ప్రజాశక్తి

ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ఏప్రిల్ నెలలో జరిగిన 2/2 మూడవ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. ఫలితాలను వర్సీ వెబ్సైట్ నుండి పొందవచ్చునన్నారు. రీవాల్యుయేషన్ కు ఈనెల తొమ్మిదవ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఒక్కొక్క పేపర్ కు 1860 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ ఫార్మా, కెమికల్ ఉత్పత్తి కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 13 మంది కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు రూ.3 లక్షల ప్యాకేజితో ఉద్యోగాలు సాధించారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్ పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను సోమవారం కళాశాల సిబ్బంది అభినందించారు. కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు ఆయా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు భాస్కరయ్య

రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య కోరారు. గుంటూరులో సోమవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో భాస్కరయ్య మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో వాచ్‌మెన్లుగా జీవనం సాగిస్తున్న క్రమంలో రజకులపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్నా ఇంత వరకూ ఎన్నికల హామీని అమలు చేయలేదని, రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాలయాపన కోసమే కమిటీ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రజక అభివద్ధి -సంక్షేమ కార్పోరేషన్‌కు విధి, విధానాలు రూపొందించి రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులను ఖర్చు చేయాలని, రజక లాండ్రీ వత్తిదారులకు నెలకు 250 యూనిట్లు కరెంటు ఉచితంగా సప్లై చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బొజ్జ సుబ్బారావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో రజకులకు నివాస స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే గల్లా మాధవికి అర్హులైన జాబితాను తయారుచేసి అందజేశామని, వెంటనే స్పందించి అర్హులైన రజకులకు ఇంటి స్థలాలు కేటాయించి నివాసగహాలు నిర్మించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. రజకుల సమస్యలపై త్వరలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మండూరు వెంకట నరసయ్య, నాయకులు పి.శ్రీనివాసరావు, ఫణితపు కోటేశ్వరరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు బెండమూరి లంక కైలాసం, పేరుపాలెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్తు లైన్లు మరమ్మత్తులు కారణంగా నేడు పట్టణంలో పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది. స్థానిక నాజర్ పేట, గురవయ్య కాలనీ, పూలే కాలనీల్లో ఉదయం 09:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు డి1 ఎలక్ట్రికల్ ఏఈ సిహెచ్ దుర్గారావు తెలిపారు. వినియోగదారులు అధికారులకు సహకరించాలన్నారు.

వాడీవేడిగా గుంటూరు కౌన్సిల్ భేటి

(మొదటిపేజీ తరువాయి)

రహదారి పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు లేవని, శివారు ప్రాంతాల్లో జనం చీకటిపడితే బయటకొచ్చే పరిస్థితి లేదని, ద్విచక్ర వాహనదారులతో పాటు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. స్పందనగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సూచనలు చేయాలని ఎమ్మెల్యే మాధవిని కోరడంతోపాటు పారిశుధ్యం బాధ్యత తీసుకోవాలని కోరగా అందుకామె సరేనన్నారు. అయితే ఇందుకు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అభ్యంతరం చెప్పారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తేవడమే బాధ్యతని అన్నారు. ఎమ్మెల్యే మాధవి జోక్యం చేసుకుంటూ తాము బాధ్యత తీసుకుంటున్నామంటే వారు విఫలమైనట్టే కదా? అని మేయర్, కమిషనర్ వైపు చూసి వ్యాఖ్యానించారు.

ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ మాట్లాడుతూ నగరంలో ఒక్క రోడ్డులో కూడా సుందరీకరణ లేదని, కనీసం మొక్కలు కూడా నాటడం లేదని అన్నారు. తెనాలి, సత్తెనపల్లి, పొన్నూరు మునిసిపాలిటీల కంటే గుంటూరు కార్పొరేషన్‌లో సుందీరకరణ అధ్వానంగా ఉందన్నారు. రెండు నెలలో ఎన్ని మొక్కలు నాటారని ఉద్యాన శాఖాధికారిని ప్రశ్నించగా 350 నాటినట్లు చెప్పారు. ఎన్ని నాటాలని లక్ష్యమని ఎమ్మెల్యే ప్రశ్నించగా 10 వేలు నాటాలని అధికారి చెప్పగా ఎమ్మెల్యే ప్రతిస్పందిస్తూ 350 నాటడానికి రెండు నెలలు పడితే 10 వేలు నాటడానికి ఎంత కాలం పడుతుందని నిలదీశారు. కార్పొరేటర్ నూకవరపు బాలజీ మాట్లాడుతూ రాజధానికి వెళ్లే అమరావతి రోడ్డులో వీధి లైట్లు సరిగా వెలగడం లేదన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా పురోగతి లేదని, తాము ఏడాదిలో చేసింది శూన్యమని ప్రజలల్లో అసంతృప్తి వస్తోందని అన్నారు. కొన్ని డివిజన్లపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని నిషేధిస్తామని చెబుతూనే

అధికారులు ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తున్నారన్నారు. కార్పొరేటర్లు రోషన్, అచ్చాల వెంకటరెడ్డి మాట్లాడుతూ వాణిజ్య సంస్థల నుంచి చెత్త సేకరణకు టెండర్లు ఖరారు చేయలేదని, అయినా అనధికారికంగా బార్లు, హోటళ్లు, సినిమా థియేటర్లనుంచి సొమ్ములు వసూలు చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే నశీర్ జోక్యం చేసుకుంటూ కమర్షియల్ చెత్త విషయంలో వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు కొత్త టెండర్లు ఖరారు విషయంలో ఇంత వరకు నిర్ణయం తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు కాలపరిమితి ముగిసి నాలుగు నెలలైనా కొత్తటెండర్లు పిలవలేదని ఆరోపించారు. కార్పొరేటర్ స్మిత పద్మజ మాట్లాడుతూ అడవితక్కెళ్లపాడు టిడ్కో ఇళ్లలో వారం రోజుల పాటు పారిశుధ్య కార్మికులు రాలేదన్నారు. కార్పొరేటరు వేములపల్లి శ్రీరాం ప్రసాద్ మాట్లాడుతూ ఇ-ఆటోలు ఎక్కడా వినియోగంలో లేవని, అధికారులు పైపైన చూసి అంతా బాగుందని అనుకుంటే పొరపాటని, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరుపై పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. బదిలీల ప్రక్రియ పూర్తయిందని రెండు రోజుల్లో కొత్త వారు బాధ్యతలు స్వీకరిస్తారని అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. కొన్ని సచివాలయాల్లో సిబ్బంది ఉండటం లేదని కార్పొరేటర్లు చెప్పగా కొంత మంది సర్వేలకు వెళ్తున్నారని ఒక్కరైనా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నశీర్ అహ్మద్

ఉంచేలా ఏర్పాట్లు చేశామని ఓబులేసు చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యే మాధవి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక్కరుంటే వాచ్‌మెన్ ఉద్యోగం చేస్తున్నారని, ఎవరు వచ్చినా వారు లేరు వీరు లేరు రేపు రండి మాపు రండి అని ప్రజలను తిప్పుతున్నారని అన్నారు. తల్లికి వందనం పథకంలో ఫిర్యాదులు చేసేందుకు వచ్చిన మహిళలకు తగిన సమాధానం చెప్పే వారు లేరని, సకాలంలో వారి దరఖాస్తు స్వీకరించకపోవడం వల్ల చాలా మంది ఈ పథకం వల్ల లబ్ధి పొందలేకపోయారని చెప్పారు. శానిటరీ అసిస్టెంట్లు 180 మందికిగాను 126 మందే ఉన్నారని, మిగతా చోట్ల ఎవరు పర్యవేక్షిస్తారని నశీర్ అహ్మద్ ప్రశ్నించారు. హోర్డింగ్ విషయంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సమావేశంలో 35 ప్రశ్నలు, 105 ప్రియాంబుల్స్, ప్రతిపాదనలు ఆమోదం ద్వారా ప్రతిడివిజన్‌లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులను చేపట్టడానికి అవకాశం కలిగిందని మేయర్ చెప్పారు. కార్పొరేటర్లకు వేతనాలు పెంచాలని, స్టడీ టూర్ ఏర్పాటు చేయాలని సభ్యులు కోరగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామమన్నారు. సమావేశంలో తొలుత ఇటీవల కాలంలో అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి, మాజీ కార్పొరేటర్ కారసాని సామ్రాజ్యం మృతికి సంతాప సూచికగా మౌనం పాటించారు. నగర కమిషనర్ పి.శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్‌ను బిగించడానికి వస్తే అడ్డుకోండి

(మొదటిపేజీ తరువాయి)

మీటర్లను బిగిస్తే ఇకపై విద్యుత్‌ను కూడా సెల్‌ఫోన్ రీఛార్జి తరహాలో ముందుగానే డబ్బులు చెల్లించి పొందాల్సి వస్తుందని, లేకుంటే విద్యుత్ సరఫరా కాదని, బిల్లుల రీడింగ్ మొత్తం ఆన్‌లైన్‌లోనే ఉంటుందని, తప్పులేమైనా ఉన్నా సమాధానం చెప్పేవారు ఉండరని అన్నారు. అధిక కరెంటు వాడే సమయాలైన రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు అధిక రేట్లు వసూలు చేస్తారని తెలిపారు. ధరలను ఎప్పుడంటే అప్పుడు పెంచుతారని, మీటర్లకు కూడా డబ్బులను జనం నుండే వసూలు చేస్తారని తెలిపారు. ఒక్కో మీటరు ఖర్చు రూ.10-17 వేలు ఉంటుందని, 93 నెలలలో మీటర్ అద్దె పేరుతో ఈ మొత్తాన్ని వాయిదాల రూపంలో వసూలు చేస్తారని చెప్పారు. రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లను అదాని కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సుమారు రూ.25 వేల కోట్లను జనం నుండి వసూలు చేస్తారని వివరించారు. ఇటువంటి ప్రమాదకరమైన మీటర్లను బిగించకుండా అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రకాష్ నగర్‌లో అడ్డగింత

ప్రజాశక్తి- తాడేపల్లి : స్థానిక ప్రకాష్ నగర్ సిఐటియు కార్యాలయంలో స్మార్ట్ మీటర్ బిగించడానికి సోమవారం విద్యుత్ సిబ్బంది వచ్చారు. ఇది తెలిసిన సిఐటియు పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు అక్కడకు చేరుకున్నారు. స్మార్ట్ మీటర్ బిగించడం వీల్లేదని అయన చెప్పినా సిబ్బంది వినకపోవడంతో సిఐటియు నాయకులు ఎదురు తిరిగారు. గంటసేపటి తర్వాత చేసేదేమీ లేక సిబ్బంది వెనుదిరిగారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరారు.

నిరసనలపై ఆంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ఇతర సంఘాల వారు శాంతి భద్రతలు పరిరక్షణలో భాగంగా ఒక వారం రోజులు ముందుగా ఆ ప్రాంత పరిధిలో పోలీస్ స్టేషన్ అధికారి వద్ద పోలీస్ వారు నిర్దేశించిన అనుమతులను తీసుకోవాలని పేర్కొన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించాలనుకొనే వారు వారి పూర్తి వివరాలను (పేరు, చిరునామా, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ మొదలగునవి) పోలీస్ వారికి అందించాలన్నారు. కార్యక్రమం తేదీ, సమయం, ప్రదేశం, ప్రదేశం యొక్క యజమాని అనుమతి పత్రం, ప్రదేశం వద్ద తీసుకునే భద్రత ఏర్పాట్లు, కార్యక్రమానికి వచ్చే మార్గాల వివరాలు పొందుపర్చాలని, హాజరయ్యే ప్రముఖుల వివరాలు, వారు వచ్చే మార్గం, వారి వెంట వచ్చే వాహనాల వివరాలు ఉండాలని పేర్కొన్నారు. ప్రజల సంఖ్య, వారికి ఏవైనా భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తే వాటి వివరాలు కూడా పొందుపర్చాలన్నారు. మైకులు, డీజే బాక్సులు వంటివి పెడుతుంటే వాటి వివరాలు ఇవ్వాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలను, ఉపన్యాసాలను, హింసాత్మక పోస్టర్లను ప్రదర్శించడం వంటివి చేయరని రాతపూర్వక హామీ ఉండాలని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ ఎల్లప్పుడూ అమలులో ఉంటుందని, నిర్వహించే కార్యక్రమం శాంతి, భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉంటే ఏ సమయంలోనైనా కార్యక్రమాన్ని చట్టపరంగా రద్దు పరచే అధికారం పోలీసులకు ఉంటుందని, కావున దానికి అంగీకారం తెలిపే పత్రం తప్పనిసరని ఎస్పీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

హెల్త్ సూపర్‌వైజర్ సాయిబాబా సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-గుంటూరు : చిత్తశుద్ధితో విధులు నిర్వహించి బెల్లంకొండ సాయిబాబా అందరి ప్రశంసలు అందుకున్నారని గుంటూరు జిల్లా ఏ.పీ ఎన్జీజీవో అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక మెడికల్ కాలేజ్ వద్ద ఉన్న ఎన్జీవో రిక్రియేషన్ హాల్లో దుగ్గిరాల తాలూకా ఎన్.జి.జి.ఓ అధ్యక్షులు బెల్లంకొండ వెంకట సాయిబాబు పదవీ విరమణ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూర్ షరీఫ్ మాట్లాడుతూ సాయిబాబు అటు అధికారులు ఇటు సహ ఉద్యోగుల ప్రశంసలు పొందాడని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యామ్‌సుందర్ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నేహా, రిటైర్డ్ జిల్లా మలేరియా అధికారి అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం సాయిబాబును ఎపిఎన్‌జిఒ నాయకులు ఘనంగా సత్కరించారు.

సాయిబాబాను సత్కరిస్తున్న ఎపిఎన్‌జిఒ నాయకులు

డిప్యూటీ డైరెక్టర్ రఫిక్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు గా ఉద్యోగ విరమణ చేసిన అబ్దుల్ రఫీక్ ని సోమవారం సాయంత్రం బ్రాడీపేట లోని జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. డివిజనల్ పి.ఆర్. ఓ. జె. శ్యామ్ కుమార్, ఎఇఐఈ లు కిషోర్, మస్తాన్, పీఆర్వో వై వెంకటేశ్వర్లు, ఏవీఎస్ కష్ణయ్య, సీనియర్ సహాయకులు డి సురేష్, టైపిస్టులు సిహెచ్ శివరామకష్ణ , ఎస్ బుజ్జి, కార్యాలయ ఉద్యోగులు , సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చోరీ కేసుల్లో ఐదుగురు అరెస్టు

305 కిలోల కాపర్ స్వాధీనం : డిఎస్‌పి జగదీష్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

67 ట్రాన్స్‌ఫార్మర్స్ దొంగతనాల్లో చోరికి పాల్పడిన 5 గురిని అరెస్టు చేసి 305 కిలోల కాపర్‌ను రికవరి చేసినట్లు గురజాల డిఎస్‌పి బి జగదీష్ తెలిపారు. సోమవారం సాయంత్రం రూరల్ సర్కిల్ పోలీసు కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం వెల్దుర్తి ఎస్ఐ సమందర్ వలి, సిబ్బందికి రాబడిన సమాచారంతో శిరిగిరిపాడు ఫారెస్టు చెక్‌పోస్టు వద్దకు వెళ్ళినట్లు తెలిపారు. పోలీసు వాహనాన్ని గమనించిన దొంగలు పరారు అవుతుండగా ఎస్ఐ తన సిబ్బందితో వారిని చుట్టు ముట్టి మధ్యవర్తుల సమక్షంలో విచారించగా వారు వివిధ గ్రామాల్లో అర్ధరాత్రి పొలాల్లో ఎవరు లేని సమయంలో ట్రాన్స్‌ఫార్మర్స్ పైభాగాన్ని తొలగించి వాటిలోని రాగి వైరు, కేబుల్‌ను దొంగిలించి మ్ముకుని జీవిస్తున్నట్లు తెలిపారు. వీరంతా ఒంగోలుకు చెందిన మొగిలి నాగరాజు, గడ్డం బయ్యన్న, ప్రతాప్ లక్ష్మీ, దారల భవాని, దేవర ఆంజమ్మగా గుర్తించినట్లు తెలిపారు. వారి నుంచి రూ 50వేలు విలువ చేసే కేబుల్ వైరు, రూ 2,69,620 విలువ చేసే 305 కిలోల కాపర్‌ను రికవరీ చేసినట్లు తెలిపారు. వీరు మొత్తం 10 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వీరు గతంలో కూడ ఇటువంటి దొంగతనాల్లో పాల్గొనగా వారిపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. కాపర్, కేబుల్ వైరు కొనుగోలు చేసిన రిసివర్స్‌పైనా కేసు పెట్టినట్లు తెలిపారు. వారు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనాల్లో నిందితులను పట్టుకుని, రికవరీలో పాల్గొన్న ఎస్ఐ, సిబ్బందిని అభినందించి, వారికి రివార్డు అందేలా సిఫార్స్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అర్బన్ సిఐ పి ప్రభాకరరావు, రూరల్ సిఐ నఫీజ్‌బాషా, ఎస్ఐలు సమందర్‌వలి, ఆశోక్, సిబ్బంది దేవర నాయక్, విజయ్, వెంకటనాయక్ పాల్గొన్నారు.

మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం- ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణ పరిధిలో ఇరువురు దొంగలను ఆరెస్టు చేసి మూడు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు గురజాల డిఎస్‌పి బి.జగదీష్ తెలిపారు. రూరల్ సర్కిల్ పోలీసుస్టేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ ఈ నెల 27వ తేదిన 12వ వార్డుకు చెందిన మంజుల దాసు ఇంటి ముందర పార్క్ చేసిన బైక్ ఉదయం కనిపించలేదన్నారు. పలు చోట్ల వెతికి దొరకకపోవటంతో బైకు దొంగతనానికి గురైనట్లు భావించి ఆదివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అర్బన్ సిఐ ప్రభాకరరావు, ఎస్‌జి సంధ్యారాణి ఆధ్వర్యంలో రెండు టీమ్స్‌గా ఏర్పడి పట్టణంలోని 150 సిసి కెమెరాల్లో 100 కెమెరాలను పరిశీలించామన్నారు. సిసి కెమెరాల ఆధారంగా సోమవారం ఉదయం పార్క్ సెంటర్‌లో సంచరిస్తున్న మాచవరం మండలం, గంగిరెడ్డిపాలెంకు చెందిన మల్లెల దేవకుమార్, ముందలపాటి గోపిక్రిష్ణను విచారించి ఆరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆరెస్టు అయిన ఇరువురిని కోర్టులో హజరు పర్చగా న్యాయమూర్తి వారికి రిమాండ్‌కు విధించినట్లు తెలిపారు. అర్బన్ సిఐ, అర్బన్ ఎస్ఐ, సిబ్బంది ప్రభుదాసు, రఫీలను అభినందించి రివార్డుల కోసం సిఫార్స్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అర్బన్ సిఐ పి ప్రభాకరరావు, రూరల్ సిఐ నఫీజ్‌బాషా, సిబ్బంది ప్రభుదాస్ పాల్గొన్నారు.

షాపులో నగదు చోరి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులోని బీసీ పాయింట్ షాపులో దొంగతనం జరిగింది. బొబ్బిలి శ్రీనివాసరావు ఆన్లైన్ సర్వీస్ పాయింట్‌తో పాటుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా బిజినెస్ కరస్పాండెంట్ (బిసి పాయింట్), జిరాక్స్ సెంటర్‌షాపును నిర్వహిస్తున్నాడు. మధ్యాహ్నం సమయంలో శ్రీనివాసరావు బయటకు వెళ్లేటప్పుడు షాపు షటరు క్లోజ్ చేసి తాళాలు వేయకుండా వెళ్ళాడు. తిరిగి మధ్యాహ్నం సమయం 2:30 గంటల సమయానికి వచ్చి చూసుకోగా షెల్ఫులో ఉన్న కలెక్షన్ డబ్బులు సుమారుగా రూ. 90 వేలకు పైగా కనిపించలేదని తెలిపాడు. ఒక వ్యక్తి షటర్ తీసి నగదు దొంగిలించే దృశ్యం సిసి కెమెరాలో రికార్డు అయింది. దాంతో శ్రీనివాసరావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూడికలు తీశారు.. వ్యర్థాలు మరిచారు

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో 6 అర్జీలు దాఖలయయి. ప్రధానంగా పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సొసైటీ ఫర్ ఎంపవర్మెంట్ అధ్యక్షులు కెసి బసవయ్య ఆధ్వర్యంలో తెనాలి జిల్లా వైద్యశాలలో డిఎడిషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. గాందేయవాది ఆర్ఆర్ గాంధీ నగరాజన్ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ, ఐపీఎస్ అధికారి ప్రకాష్ సింగ్ వర్సెస్ యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండ్ అదర్స్ కేసులో పోలీస్ శాఖలో స్వయం ప్రతిపత్తి, జవాబు దారీతనం పెంచడానికి సుప్రీం కోర్టు సూచించిన ఏడు మార్గదర్శకాలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అర్జీలను పరిశీలించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని సబ్‌కలెక్టర్ వెల్లడించారు. పిజిఆర్ఎస్లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం : డిఎస్‌పి

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ఉయ్యాల తిరుపతిరావు (35) మతి పట్ల ఆరోపణలు అవాస్తమని నర్సాపేట డిఎస్పి నాగేశ్వంరావు తెలిపారు. సోమవారం వినుకొండ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిరావుకు తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన స్వాతితో గత మూడేళ్ల కిందట వివాహమైందనీ, కుటుంబ కలహాలతో స్వాతి పుట్టింటికి వెళ్లడం ఇటీవల పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తన కుమారుడు భార్య స్వాతి పెట్టిన వేధింపులకు గురై మృతి చెందాడని తల్లి సామ్రాజ్యం శావల్యాపురం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారన్నారు. తిరుపతిరావు మృతికి విద్యుత్ శాఖ అధికారులు, ఎన్డీఏ ప్రభుత్వమని కొందరు చేస్తున్న ప్రచారం, ఆరోపణలు అవాస్తమని అన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టు : పిడుగురాళ్ళ
ఓ.యస్. నెం. 107/2024

బిట్వీన్ :
జొరిగె లక్ష్మి నరసింహారావు ....వాది
వర్సెస్
చందా కొండయ్య, డోర్ నెం. 7-111, పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా ... ప్రతివాది

పై నెంబరు కేసులో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-07-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులోఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదాతేది : 02-07-2025

కొప్పుల రామిరెడ్డి,
వాది తరఫు న్యాయవాది,
పిడుగురాళ్ళ.
సెల్ : 9985910068.

బస్ షెల్టర్లు ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానంలో ఎగువ, దిగువ సన్నిధిలో వద్ద మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.7 లక్షలతో నిర్మించిన బస్సు షెల్టర్లను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. స్వామివారి కళ్యాణ ప్రాంగణంలో ఈ బస్ షెల్టర్లను దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణాధికారి కోగంటి సునీల్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించి యాత్రికులకు అంకితం చేశారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురళీమోహన్, చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి ఇసునూరు ఆర్థిక సౌజన్యంతో నిర్మించిన బస్ షెల్టర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పి.రాజశేఖర్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. దేవస్థానం కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన బస్సు సెంటర్ నుండి రోజు ఉదయం 7 గంటల నుండి ఎగువ సన్నిధికి (ఫ్రైడ్ ఆఫ్) మంగళగిరి ఉచిత బస్సు సర్వీస్ ఉందని తెలిపారు.

బస్ షెల్టర్ ప్రారంభిస్తున్న కోగంటి సునీల్‌కుమార్

ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం బాపనయ్యనగర్‌లోని ప్రభుత్వ భూమిలో పూడిగుడిసెలు వేసుకుని 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న 150 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.జాన్‌పాల్ విన్నవించారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి హక్కులు కల్పించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో 30 నరసరావుపేటలో అమలు కాలేదన్నారు. కార్యక్రమంలో టి.వెంకటేశ్వర్లు, సిహెచ్.నాగేశ్వరావు, సిహెచ్.వెంకటేశ్వర్లు, షేక్ మాబులా, ఎస్.వెంకటరత్నం, లక్ష్మి, నాగరాజు, షేక్ సలాం, షేక్ జాన్‌బి, పిచ్చమ్మ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.90/2023

Between:
Sri Bhamidimarri Vasudeva Rao ...Plaintiff
And:
Smt. Sesesetty Prasanna & 13 others ... Defendants

SUMMONS

To,
D-6: Sri Yerramsetty Naga Raju, S/o. Sanni Babu, R/at D.No.6-43, Vellanki Village, Anandapuram Mandal, Visakhapatnam District.
D-10: Sri Yerramsetty Prasanna Bhargavi, W/o. Simhachalam, D/o. Late Pydiraju, R/at D.No.2-1-1, Gollapeta, Bapatla, Guntur District.

Whereas the above named plaintiff has filed the above suit against you for Declaration and others reliefs. The same stands posted to **16-07-2025 at 10:30 A.M.** for your appearance, on that day you are personally or through an Advocate shall attend before the Hon'ble Court at **10:30 A.M.,** failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

C.S. SEKHAR,
C. SYAMALA,
B.A. SRIDHAR,
Advocates,
Flat No.205, Sarada Towers, Facor Layout, Ram Nagar, Visakhapatnam. Cell: 99481 16888.

IN THE HON'BLE COURT OF THE I ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.A.425/2023 in O.S.90/2023

Between:
Sri Bhamidimarri Vasudeva Rao ...Petitioner/Plaintiff
And:
Smt. Sesesetty Prasanna & 13 others ...Respondents/Defendants

NOTICE

To,
R-6: Sri Yerramsetty Naga Raju, S/o. Sanni Babu, R/at D.No.6-43, Vellanki Village, Anandapuram Mandal, Visakhapatnam District.
R-10: Sri Yerramsetty Prasanna Bhargavi, W/o. Simhachalam, D/o. Late Pydiraju, R/at D.No.2-1-1, Gollapeta, Bapatla, Guntur District.

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A. against you and the same stands posted to **16-07-2025 at 10:30 A.M.** for your appearance, on that day you are personally or through an Advocate shall attend before the Hon'ble Court at **10:30 A.M.**, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

C.S. SEKHAR,
C. SYAMALA,
B.A. SRIDHAR,
Advocates,
Flat No.205, Sarada Towers, Facor Layout, Ram Nagar, Visakhapatnam. Cell: 99481 16888.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక టీడీపీ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. 11వ వార్డుకు చెందిన సునగల వరప్రసాద్‌కు రూ.71,800 వేలు, పగల అన సూర్యకు రూ 42,674 వేల విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, ఆంధ్రప్రదేశ్ పద్మశాలి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, 11వ వార్డు అధ్యక్షులు కారంపూడి శివరామకష్ణ, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస రావు, జంజనం చిన్న శ్రీనివాసరావు, వెనిగళ్ళ ఉమా కాంతరావు, దామర్ల పరమేష్, అవ్వారు ప్రసాద్, కొమ్మూరి మారుతీ నగేష్ పాల్గొన్నారు.

రామ సుబ్బారావుకు వినతిపత్రం ఇస్తున్నబొట్ల రామకృష్ణ

9వ తేదీ బంద్‌లో పాల్గొనండి

ప్రజాశక్తి- మేడికొండూరు

మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామ పంచాయతీ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో జులై 9వ తేదీ జాతీయ గ్రామీణ బంద్ లో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి కె రామ సుబ్బారావుకి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు పోరాడి ప్రాణత్యాగం చేసి 1986 నుండి 1956 వరకు సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ బిజెపి ప్రభుత్వం రద్దు చేసింది అని అన్నారు. దానికి బదులుగా నాలుగు లేబర్ కోడ్ లను చట్టం చేసి కార్మికులను, కార్పోరేట్ సంస్థలకు బానిసలు చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. ఈ చట్టం రద్దు చేసే వరకు కార్మికులంతా ఐక్యముగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నూతక్కి రత్తయ్య, దాసు, మస్తానమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీన కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెలో ఎయిమ్స్ లో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. సోమవారం సాయంత్రం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో సిఐటియు ముద్రించిన సమ్మె బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఎం బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కే బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు ఏ రవికుమార్, కే రాజమోహన్, కిరణ్, లక్ష్మి జ్యోతి పాల్గొన్నారు.

రెండు బైకులు చోరీ

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలో ఇళ్ళ ముందు పార్కు చేసిన రెండు ద్విచక్రవాహనాలు చోరీకి గురయ్యాయి. పట్టణంలోని 12 వార్డులో నివాసముండే మంజుల దాసు తన బైక్ ను ఇంటి ముందు రాత్రి పార్క్ చేయగా ఉదయం కల్లా మాయం అయింది. పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా వెనుక నివాసముండే వ్యాపారి చుండూరి నరసింహారావు ఇంటి ముందు తన ద్విచక్రవాహనం చోరీకి గురైంది. పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి ఇంటి నుండి చెత్త ను క్లాప్ మిత్రలు వేర్వేరుగా సేకరించాని ఎంపీడీఓ కె శివపార్వతి అన్నారు. సోమ వారం మండల పరిధిలోని పాత మల్లయపాలెలో ఉద యాన్నే ఇంటి నుండి చెత్త సేకరణ విధానాన్ని ఆమె కార్యదర్శి వి ఎస్ ఎన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. చెత్త అంత చెత్త నుండి సంపద కేంద్రాల వద్దకు చేర్చాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ దశ్య పరిశుద్యం కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమ లను నివారించాలని తెలిపారు. ట్యాంక్‌లో ఉన్న నీళ్ళు పరిశీలించాలని సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ నాయకులు పాల్గొన్నారు.

ఆశాల నియామకాల్లో రాజకీయ జోక్యం వద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆశా వర్కర్స్ నియామకాల్లో పారదర్శకత పాటించాలని, రిజర్వేషన్ పద్ధతిలో నియమించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అర్జీనిచ్చారు. అనంతరం సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీను మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 1294 ఆశా వర్కర్ల పోస్టుల నియామకంలో రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన అభ్యర్థులను నియమించాలని కోరారు. కొన్ని సచివాలయాలలో అప్లికేషన్‌లను అభ్యర్థులకు ఇవ్వకుండా, రాజకీయ నాయకులను కలవాలని చెబుతున్నారని, ఆయా సచివాలయాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు వై.మురళి గౌడ్, నాయకులు కె.రమేష్, టి.శివశంకర్ పాల్గొన్నారు.

'బనకచర్ల'తో 20 గ్రామాలకు ముంపు

ప్రజాశక్తి - వినుకొండ : బనకచర్ల రిజర్వాయర్ నిర్మాణంతో బొల్లపల్లి మండలంలోని 20 గ్రామాలు మునిగిపోతాయని, ముంపు గ్రామాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ ఏపీ రైతు సంఘం, వరికపూడిసెల ప్రాజెక్టు సాధన కమిటీ నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఆయా గ్రామాలను తొలగించి రిజర్వాయర్ పూర్తిగా ఫారెస్ట్ భూమిలో నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. పర్యావరణ, వన సంరక్షణ అనుమతులు వచ్చినప్పటికీ అటవీ శాఖలు చెల్లించాల్సిన రూ.14 కోట్లు ప్రభుత్వం చెల్లించలేక ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని చెప్పారు. వీటిని చెల్లించి ప్రాజెక్టు పనులు సత్వరం చేపట్టాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, ఎస్.కోటిరెడ్డి, హనుమంతనాయక్, రామునాయక్, శివా నాయక్ ఉన్నారు.

పల్నాడులో కేంద్ర జలశక్తి శాఖ బృందం పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కేంద్ర జల శక్తి శాఖ ద్వారా జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాల అమలుతీరు, పురోగతిని కేంద్ర జల శక్తి శాఖ అధికారులు కె.కిరణ్‌కుమార్, రేష్మ పిళ్లైతో కూడిన అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. తొలుత వారు నరసరావుపేట కలెక్టరేట్‌లో జల్ జీవన్ మిషన్, నీటి లభ్యత స్థాయిలు, అమృత్ 2.0, కాంపా, చిన్న నీటి పారుదల పథకాలు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా చేపడుతున్న పథకాలపై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను నిర్ణీత గడువు ప్రకారం పూర్తి చేయాలన్నారు. గుంటూరు జిల్లాలో పనులు చేపడుతున్న తీరు బాగున్నా వాటిని సంబంధిత వెబ్‌సైట్లలో ఫొటోలు అప్‌లోడ్ చేయక పోవటం వల్లపనుల పురోగతి ఆన్‌లైన్‌లో కనిపించటం లేదన్నారు. చేసిన పనుల తాలూకు ఫొటోలు వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. శాఖల వారీగా చేపడుతున్న నీటి సంరక్షణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి - మాచర్ల

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బి.మహేష్ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఎపి మన్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబుకు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కార్మిక వర్గం స్వాతంత్రానికి ముందు, ఆ తర్వాత పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పుచేసి, కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. దేశంలో సహజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రైతాంగ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని చెప్పారు. పేదరికం, నిరుద్యోగం, అసమానతలు పెరుగుతుంటే మతం పేరుతో రాజకీయాలు చేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని రంగాల వారు సమ్మెలో భాగాస్వాముల కావాలని కోరారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు, షరతులు లేకుండా తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అమలు, మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికులకు జిఒ 1615 అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

సమ్మెలో అంగన్వాడీలంతా పాల్గొనాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు ద్రోహం చేసిందని ఈ లేబర్

కోడ్‌లను రద్దు చేయాలనే డిమాండ్‌తో 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలంతా పాల్గొనాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన అంగన్వాడీల విస్తృత సమావేశం సుజాత అధ్యక్షతన నిర్వహించగా మల్లీశ్వరి మాట్లాడుతూ 16 అంశాలతో సమ్మె డిమాండ్లు రూపొందించినట్లు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చేసి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంతో కొన్ని డిమాండ్లు అంగీకరిపంజేశారని, అయితే ఆ ఒప్పందాలకు సంబంధించి ప్రస్తుత కూటమి ప్రభుత్వం జీవో తెచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, అంగన్వాడి నాయకులు ఎస్.అహల్య, అంజనీ, జ్యోతి, ప్రభావతి, కళ్యాణి పాల్గొన్నారు.

పాఠశాల ఎఇఎల్‌సి ఆస్తికాదు..

- అది గ్రామస్తుల కష్టంతో ఏర్పాటైన బడి..
- అన్యాక్రాంతం కాకుండా కాపాడి అభివృద్ధి చేస్తాం
- యడ్లపాడు హైస్కూల్ కమిటీ, పూర్వ విద్యార్థులు

పాఠశాల ఆవరణ

ప్రజాశక్తి-యడ్లపాడు/చిలకలూరిపేట

మండల కేంద్రమైన యడ్లపాడు లూథరన్ పాఠశాల ఎఇఎల్‌సి (ఆంధ్ర ఇలాంజలికల్ లూథరన్ చర్చి) వారి సొంత ఆస్తి కాదని, పూర్తిగా యడ్లపాడు గ్రామస్తులకు చెందినదని, ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాక్రాతం కానివ్వబోమని యడ్లపాడు హైస్కూల్ కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు హైస్కూల్లో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. పాఠశాల భవనాలను కబ్జాచేసి ప్లాట్లుగా మార్చబోతున్నారని, వాటిని అమ్ముకునే ప్రయత్నాల్లోనూ ఉన్నారని అంటూ స్కూల్ నిర్వహణతో, గ్రామంతో సంబంధం లేని వారు దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన ఐదేళ్లకు గ్రామంలోని కొంతమంది అభ్యుదయ యువకులు స్థానిక పెద్దలతో కలిసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ పాఠశాలను ఏర్పాటు చేశారని, 90 సెంట్లలో 14 గదులను నిర్మిచారని తెలిపారు. గ్రామస్తులంతా కలిసి హైస్కూల్ కమిటీ ఆధ్వర్యంలో వరండా, స్కూల్ చుట్టూ ప్రహరీ నిర్మించారని చెప్పారు. అయితే మరిన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందించడానికి ఎఇఎల్‌సి ముందుకు రావడంతో పాఠశాల నిర్వహణను మాత్రమే వారికి అప్పగించారని తెలిపారు. యడ్లపాడు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వందల మంది విద్యార్థులతో, పదుల సంఖ్యలో ఉపాధ్యాయులతో కళకళలాడిన పాఠశాల ఇకమీదటా అదేవిధంగా ముందుకెళ్లడానికి యడ్లపాడు గ్రామ ప్రజలందరి తరపున హామీ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయని, విద్యార్థుల నమోదు క్రమంగా తగ్గి ఇప్పుడు విద్యార్థులేమీ లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులతో అధ్వాన స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ఉపాధ్యాయులు, మంచి వసతులతో నాణ్యమైన విద్యనందిస్తామని హామీని ఎఇఎల్‌సి యజమాన్యం కొద్దిరోజులకే విస్మరించిందని, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచి ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టాలని గ్రామస్తులు పలుమార్లు కోరినా ఖాతరు చేయలేదని, దీంతో నాలుగేళ్ల నుండి ఒక్క విద్యార్థి కూడా ప్రవేశం పొందలేదని తెలిపారు. ఈ చర్యల వల్ల పాఠశాల భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు నెలవయ్యాయని అన్నారు. ఈ పరిస్థితులన్నింటినీ చక్కదిద్ది పాఠశాలను అభివృద్ధి చేయడానికి తాము కృషి చేస్తామని చెప్పారు.

పూర్వ విద్యార్థుల మాట..

లింగారావుపాలెం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి నంబూరి శివరామకృష్ణ మాట్లాడుతూ తనతోపాటు తన కుటుంబీకులూ ఇక్కడే చదువుకున్నారని, తన పూర్వీకుల శ్రమ ఫలితంగా ఏర్పాటైన పాఠశాల భవిష్యత్ ఉన్నతంగా ఉండాలని, అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. మరో పూర్వ విద్యార్థి అయిన కేంద్ర ప్రభుత్వ సంస్థ మాజీ అధికారి బెజ్జం రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామస్తుల కృషిని రానున్న తరాలకు అందించడానికి తన పూర్తి సహకారం అందిస్తానన్నారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి పుల్లగూర సునీల్ మాట్లాడుతూ రైతులు, శ్రమ జీవుల సమిష్టి కృషితో పాఠశాలను నిర్మించారని, ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన అనుమతుల మంజూరు కోసం పాటుపడతానని చెప్పారు. సమావేశంలో స్కూలు కమిటీ ఉపాధ్యక్షులు ఎన్.కాళిదాసు, కార్యదర్శి ఎం.రామారావు, సిహెచ్.విఘ్నేశ్వర్‌రెడ్డి, పి.రత్తయ్య, కె.రామస్వామిరెడ్డి, జె.అంజేశ్వరరావు, పి.రామారావు, యడ్లపాడు, పరిసర గ్రామాల ప్రముఖులు పాల్గొన్నారు.

పేదల స్థలాల్లో రియల్టర్ల రోడ్డుపై ఆందోళన

స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

రియలెస్టేట్ వ్యాపారుల చర్యల కారణంగా ఆందోళనకు గురవుతున్న తాము న్యాయం కోసం అధికారుల చుట్టూ నెలలతరబడి తిరుగుతున్నామని మండలంలోని ఇక్కుర్తి గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులకు సోమవారం మరోసారి విన్నవించారు. దీనిపై వివరాల ప్రకారం.. 2006లో అప్పటి ప్రభుత్వం పేదలకు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలిచ్చింది. ఇక్కుర్తిలో 16 కుటుంబాలకు పట్టాలివ్వడంతో వారంతా అ స్థలాల్లోనే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో మూణ్ణెల్ల కిందట ఈ స్థలాలకు సమీపంలో వేసిన రియలెస్టేట్ వెంచర్ల కోసం రోడ్డును పేదల స్థలాల నుండి వేశారు. దీంతో పేదల స్థలం కొంత పోవడంతోపాటు మిగతా స్థలాన్నీ ఖాళీ చేయించాలని రియల్టర్లు, రాజకీయ నాయకులు చూస్తున్నారని పేదలు చెబుతున్నారు. దీనిపై తాము కలెక్టర్‌కు, ఎమ్మెల్యే అరవిందబాబుకు, ఆర్‌డిఒ, తహశీల్ధార్‌కు సైతం ఫిర్యాదు చేశామని, ఎమ్మెల్యే, ఆర్‌డిఒ స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని హామీనిచ్చారని చెప్పారు. అయితే మాలో ఇంకా భయాందోళనలు ఉన్నాయని, తమలో సగం మంది ఒంటరి మహిళలమేనని అంటున్నారు. దీనిపై వారు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో మరోసారి అర్జీనిచ్చారు. పరిశీలించిన ఆర్‌డిఒ వారిని తహసీల్దార్ కార్యాలయం వద్దకు పంపారు. తహశీల్ధార్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున అక్కడే స్థలాలు కేటాయించి పట్టాలు అందచేస్తానని హామీ ఇచ్చారు. ఇది తెలిసిన సిపిఎం నాయకులు పేదల స్థలాలను పరిశీలించి వారికి అండగా ఉంటామని చెప్పారు. దీనిపై తహశీల్ధార్ వేణుగోపాలరావును ప్రజాశక్తి వివరణ కోరగా వివరణ కోరగా.. గతంలో వారికి పట్టాలిచ్చారని, గత ప్రభుత్వం చేపట్టిన భూరీ సర్వేలో భాగంగా వీరికి కేటాయించిన స్థలాలకు ఎదురు డొంక ఉందని, డొంక హద్దు కొంత భాగం వీరి స్థలాల వైపు ఉందని, అందువల్ల వీరికి అక్కడే స్థలాలు కేటాయించి పట్టాలిస్తామని చెప్పారు.

పనులకు అడ్డుపడుతున్న కూటమి ప్రభుత్వం : వైసిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పంచాయతీ రాజ్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వైసిపి సర్పంచులు, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఆలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి పడాల చక్రారెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పడాల శివారెడ్డితో కలిసి నరసరావుపేట కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్‌కు పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే కూలి రూ.300లో సగం డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్లు తీసుకొని ఇబ్బంది పెడుతున్నారని, వారిపై విచారణ జరిపి కూలీలకు న్యాయం చేయాలని కోరారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1150 కోట్లను పంచాయతీలకు సంబంధించిన పనులకు ఖర్చు పెట్టకుండా ఇతర పథకాలకు వాడుతున్నారని, దీంతో గ్రామాల్లో వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, జీతాల చెల్లింపునకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో 80 శాతం పంచాయతీలో వైసిపి సర్పంచ్‌లు ఉన్నారని, అయితే వీరు పనులు చేయకుండా సెక్రెటరీలను అడ్డు పెట్టుకుని ప్రభుత్వం అడ్డు పడుతోందని విమర్శించారు. గ్రేడ్ వన్ పంచాయతి సెక్రటరీలు 1350 మందికి ఇంకా పోస్టింగులు ఇవ్వలేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.రవీంద్రబాబు, పి.శివారెడ్డి, ఎం.హరినారాయణ, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎం.వెంకటేష్, టి. శ్రీనివాసరావు, బి.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలి..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్. చెంగయ్య, ఎం.రవి, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ మాట్లాడుతూ అన్నారు. సోమవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన శిబిరం ప్రారంభించి వారు మాట్లాడారు. శిబిరంలో కార్మికులు అర్ధనగ్నంతో ప్లేట్లు పట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 17రోజులు పాటు మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె చేయడంతో ఆనాటి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంజనీరింగ్, పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు జరపడం లేదని విమర్శించారు. సమ్మె కాలపు ఒప్పందాల గురించి అనేక పర్యాయాలు మున్సిపల్ శాఖ మంత్రిని, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసినప్పటికీ పరిష్కారం రావడంలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు ఆందోళన ప్రారంభించారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. జీవో ప్రకారం 18000 ఇవ్వాల్సి ఉండగా, పదిహేను వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం 26000 అమలు చేయాల్సి ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వేసిన తల్లికి వందనం పథకంలో ఇంజనీరింగ్ కార్మికుల పిల్లలకు ఇవ్వలేదని విమర్శించారు. 25 వేల రూపాయలలోపు వేతనం ఉన్న వారందరికీ ఇస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసి అమలు చేయడం లేదని విమర్శించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. పోరాటాలను ఉధృతం చేస్తే అన్ని రాజకీయ పార్టీలను, కార్మిక సంఘాలను కలుపుకొని పోవాల్సి వస్తుందని అన్నారు. అందువలన సిపిఎంగా మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆర్టీసీ యూనియన్ నాయకులు కె.పాములు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. వారి అడుగుతున్న న్యాయమైన కోరికలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. సిఐటియు మండల రూరల్ నాయకులు యు.దుర్గారావు మాట్లాడుతూ నాలుగు రోజులు పాటు జరిగే నిరసన కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జులై 4వ తేదీన విజయవాడలో జరిగే ఆందోళన కార్యక్రమానికి ఈ ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో కార్మికుల హాజరు కావాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా ఉండి 10 గంటల పని దినానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గని జయప్రదం చేయాలని కోరారు. అభ్యుదయ వాది ఆర్ సాంబశివరావు నిరసన శిబిరాన్ని సందర్శించి ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, టి.కేదార్నాథ్, ఎన్.ప్రకాష్, కె.దుర్గారావు, పి.రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికుల నిరసన శిబిరంలో పాల్గొని మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

9న సమ్మెకు సహకరించండి

ప్రజాశక్తి - తాడేపల్లి

ఈనెల 9న ట్రేడ్ యూనియన్‌ల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెకు సహకరించాలని సోమవారం టీటీడీ రైల్వే యార్డ్ ముఠా కాంట్రాక్టర్ మేనేజర్ అయిన రవిచంద్రరెడ్డి, సురేందర్ రెడ్డి సోమవారం కోరారు. ఆరోజు ముఠా కార్మికులు విధులకు హాజరుకారని తెలిపారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల అనేక సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, టి.వెంకటయ్య, జలాత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే చేపల గ్రేడింగ్ కంపెనీ, మందులు తయారీ కంపెనీ, ఇండియన్ ఆయిల్ కంపెనీ, హిందుస్థాన్ పెట్రోల్ కంపెనీ, గౌతం ఫుడ్స్ కంపెనీ, సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు.

సమ్మెనోటీసు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య అన్నారు. సోమవారం అంగన్‌వాడీ నూతన సెక్టార్లలో సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు, రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఆరుగురితో నూతన సెక్టార్ కమిటీ ఎన్నికైంది. సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్.ఎస్.చెంగయ్య

మాట్లాడుతున్న సిఐటియు డివిజన్ కార్యదర్శి హుస్సేన్‌వలి

అంగన్‌వాడీ ఉద్యోగులను స్కీం వర్కర్లుగా గుర్తించాలి

ప్రజాశక్తి - కొల్లిపర

అంగన్‌వాడీ ఉద్యోగులను స్కీం వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలిన సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి కోరారు. సమ్మె ప్రచారంలో భాగంగా కొల్లిపర మండలం తూములూరు అంగన్‌వాడీ సెక్టార్‌లో ఆయన మాట్లాడారు. అంగన్వాడీలు ఐక్యంగా పోరాడిన ఫలితంగానే కొన్ని హక్కులు సాధించుకున్నార్నారు. సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు 9న జరిగే సమ్మెకు మద్దతుతెలు పుతుందని వివరించారు. జులై 9న ఉదయం 9 గంటలకు కొల్లిపర అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రైతుల విద్యుత్ సమస్య పరిష్కరించండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాలలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతం రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకర్ అన్నారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం ఎన్.యోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. దుగ్గిరాల మండలం పరిధిలోని గ్రామాలకు మరియు పొలాలకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెనాలి మండల రూరల్ గ్రామం చక్రాయపాలెం సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అవుతుందని దీనితో చిన్నపాటి గాలికి వర్షానికి తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే దుగ్గిరాలలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. రైతులకు సబ్సిడీపై కరెంటు మోటార్లు అందజేయాలన్నారు. డెల్టా ప్రాంతంలో మురుగునీటి సమస్య ఎక్కువ ఉందని, అధిక వర్షాలు కురిసినప్పుడు తరచుగా పంట పొలాలు ముంపుకు జరుగుతున్నాయని మండల పరిధిలోని డిఆర్‌బిసి డ్రెయిన్‌తో పాటు ఇతర డ్రైనేజ్ కాలువలలో పూడికలు తీసి పంటచేలు కాపాడాలన్నారు. కల్తీ విత్తనాలు, పురుగు మందులు ఎరువులు అమ్మకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని అన్నారు. పొలాలను రీ సర్వే చేసేటప్పుడు రైతులకు ముందస్తు సమాచారం అందించి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.అమ్మిరెడ్డి, వై.బ్రహ్మేశ్వరరావు, ఎ.పాములు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకర్

లంక భూముల సాగుదారులకు పట్టాలివ్వాలి

పెద్ద కొండూరు గ్రామ సచివాలయంలో అర్జీ ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - దుగ్గిరాల

లంక భూముల్లో సాగుదారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు కోరారు. మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో సోమవారం రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా సాగు చేస్తున్న వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లభించటం లేదన్నారు. దీనితో వారు ఎటువంటి బ్యాంకు రుణాలుగాని ప్రభుత్వ పథకాలు గాని పొందలేక పోతున్నారని తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేసి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. మండల నాయకులు దాసరి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం.నాగమల్లేశ్వర రావు, జెడ్పి బాలరాజు. స్థానికులు ఎల్.రేణుక, ఎం.సాంబశివ రావు, వీరరాఘవయ్య, జనార్దన్‌రావు, విజయ కుమార్, మర్యాదదాసు, జవాన్ మార్క్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దంటూ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని రామయ్య కాలనీలో సోమవారం స్మార్ట్ మీటర్లు వద్దే.. వద్దంటూ సిపిఎం ముద్రించిన కరపత్రాలను ఇంటి ఇంటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వలన రానున్న రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని కరెంటు భారాలు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మొత్తం కరెంటు అంతా కూడా అదా అని అంబానీ చేతులకు వెళుందని,ప్రవేట్ వ్యక్తులు చేతులకి కరెంటు వెళితే యదేక్షగా దోస్కోవటానికి తలుపులు బార్ల తెరిచినట్లేనని విమర్శించారు. వివిధ రకాల సర్ చార్జీలు పేరుతో వాడిన కరెంటు కంటే రెండింతలు అదనంగా బిల్లులు వస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పెరిగిన ఛార్జీలను చెల్లించలేక పేదవాళ్లు అనేక ఇబ్బంది పడుతున్నారని దుర్గారావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు డు బసవన్న లాగా తలపటం మానుకోవాలని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టమని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ఏ బాటలో నడిచారో అదే బాటలో ఈ రోజున కూటమి ప్రభుత్వం నడవటం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం నాయకులు వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు వేముల వెంకటేశ్వరరావు, ఎం.మల్లేశ్వరి, వి.రమణ, వై.ప్రసాద్, టి.నాగవేణి, సిహెచ్.లక్ష్మి, వేముల దేవా, షేక్ హసీనా, చల్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

నేడు మంగళగిరిలో డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

డాక్టర్స్ డే సందర్భంగా మంగళగిరి పట్టణంలో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్లను సన్మానిస్తున్నట్లు ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కన్వీనర్ వి.వి.ప్రసాద్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వా సుపత్రిలో పేదలకు తక్కువ వేతనంతో వైద్యసేవలందిస్తున్న వైద్యులందరినీ సన్మానిస్తామని తెలిపారు. ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ 15 సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించడం జరిగిందని తెలిపారు. ఈ పోరాటంలో ఉన్న ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎస్. సాయిప్రసాద్, డాక్టర్ వంశీకృష్ణ, సాధన కమిటీ సభ్యులందరిని సన్మానిస్తున్నట్లు చెప్పారు. వైష్ణవి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు. విలేకరుల సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎస్.బాలకృష్ణ, ఎం.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు

బాడ్మింటన్‌లో రుచేంద్రకు సిల్వర్ మెడల్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారుడు రుచేంద్ర తిరుపతి ఇటీవల హైదరబాద్‌లో జరిగిన జాతీయ బాడ్మింటన్ పోటీల్లో సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. తెలంగాణి బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకూ సికింద్రాబాద్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో జరిగిన పోటీలలో రుచేంద్ర మెన్స్ సింగిల్స్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరాలు రువేంద్రకు. అభినందనలు తెలిపారు.

ఏడాదిలోనే ఇంటింటికీ పథకాలు : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఇంటింటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ప్రతిఒక్కరికీ ఏదోక రూపంలో ప్రయో జనం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇదే విషయంలో జులై-2 నుంచి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేపడుతున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి మంగళవారం వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. సమా వేశానికి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, క్లసర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, గ్రామ నూతన కమిటీల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. పార్టీ భవిష్యత్తు కార్యచరణపై ప్రధానంగా చర్చిం చనున్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు, పార్టీ కార్య క్రమాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు, మూడు పార్టీల సమన్వయంపై చర్చించి దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.

పోలీసు కార్యాలయంలో స్పందనకు 88 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఎస్.పి కె.శ్రీనివాసరావు పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం సమస్యలకు సంబంధించి 88 ఫిర్యాదులు అందా యన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ

పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలకు మాచర్ల రోటరీ క్లబ్, లవ్ అండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం10 సీలింగ్ ఫ్యాన్‌లను పాఠశాల హెచ్‌ఎం దుర్గాభవానికి సోమవారం అందజేశారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, లవ్ అండ్ లాఫింగ్ క్లబ్ సెక్రటరీ రవి కుమార్, వైద్యులు కొండవీటి రామకోటయ్య, పఠాన్ నగూర్‌వలి, తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వర రావు, వార్డెన్ నాగ మల్లీశ్వరి పాల్గొన్నారు.

ఓటు హక్కు స్వచ్ఛందంగా వినియోగించుకోండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యార్థులు స్వచ్ఛందంగా, డబ్బుకు ఆశపడకుండా ఓటు వేయాలని మండల తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. స్థానిక సోమవారం మోడరన్ డిగ్రీ కళాశాలలో జరిగిన నా ఓటు- నాహక్కు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు అధ్యక్షత వహించిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఓటు అమ్మడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుందన్నారు. కార్యక్రమంలో కె.బ్రహ్మయ్య, కె వెంక టేశ్వరరావు, సి హెచ్ శ్రీరాములు, గోవిందు విష్ణు, షేక్ షమ్మీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, పాటలు, నత్యాలు, కథలు, నాటికలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పెద్ద కూరపాడు మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు, విద్యాశాఖ అధికారి 2 తాడిశెట్టి సత్యనారాయణ కోరారు. సోమవారం పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి తల్లికి వందనంలో భాగంగా డ్రాయింగ్ , కథలు, పాటలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జెసి సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా స్థాయిలో జిఎస్‌టి వసూళ్లు, సమర్థ నిర్వహణలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయ కమిటీ సమావేశం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో సోమవారం జరిగింది. జెసి మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పన్ను పరిపాలనను మెరుగుపరచడం, పన్ను వసూళ్లను సమర్థ వంతంగా నిర్ధారించడమే లక్ష్యమన్నారు. జిఎస్‌టిలో నమోదు చేయని వ్యాపారాలను గుర్తించి పన్ను పరిధిని విస్తరించాలని, మొండి బకాయిదారుల ఆస్తుల గుర్తింపునకు రెవెన్యూ శాఖ, బ్యాంకుల సహకారం ద్వారా పాత బకాయిలను వసూలు చేయాలని చెప్పారు. మైనింగ్ అక్రమ రవాణా ద్వారా జరిగే పన్ను ఎగవేతను అరికట్టడం, రాష్ట్ర పన్ను ఆదాయం పెంచడానికి స్థానిక కొనుగోళ్లను తప్పనిసరి చేయాలని చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు వారి శాఖల్లో టిడిఎస్ నిబంధనలను పాటించేలా చూడాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలు, పరిశ్రమల శాఖ నుండి ఇప్పటికే మొదలైన, భవిష్యత్ లో చేపట్టబోయే పన్నుల వివరాలు, సంబంధిత జిఎస్.టి చెల్లింపు వివరాలను సేకరించాలని ఆదేశించారు. టిడిఎస్ రిటర్న్, చెల్లింపు డిఫాల్టర్ల సమాచారం కోసం ఇంజినీరింగ్ శాఖల నుండి సహకారం అవసరమన్నారు. పలు శాఖల నుండి డేటా సేకరించి వత్తి పన్నును పర్యవేక్షించాలని, అవకతవకలను అరికట్టడానికి పోలీస్ శాఖల సహకారం తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో గుంటూరు-2 జాయింట్ కమిషనర్ బి.గీతా మాధురి, డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు, నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ పర్యటన

డ్రోన్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, రైతులు, నాయకులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో మాజీమంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పర్యటించి రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందజేసి పలు అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రైతులకు సబ్సిడీపై పంటల మీద మందులను పిచికారి చేసే రూ.10లక్షల విలువైన డ్రోన్లను రాయితీ మీద లక్ష 96 వేల 2 వందల రూపాయల రైతు వాటా కింద ఇరుకుపాలెం గ్రామానికి చెందిన చంద్రబోస్ గ్రూపునకు, బొల్లవరం గ్రామానికి చెందిన సిద్ధివిఘ్నేశ్వర గ్రూపునకు కిసాన్ డ్రోన్ల ఆయన లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరికరాలను పెద్ద మొత్తంలో రాయితీపై కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తోందన్నారు. అనంతరం రూ. 2 కోట్ల 60వేలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కేజీబీవీ జూనియర్ కళాశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, గోగినేనికోటేశ్వరరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, శిరిగిరి శ్రీనివాసరావు, శిరిగిరి వెంకట్రావు, అత్తోట కృష్ణ, సర్పంచ్ గోపుఅప్పమ్మ, నాము శివ,షేక్ మాభు సుభాని, శిరిగిరి గోపాల రావు, కళ్ళం వీరభాస్కర్‌రెడ్డి, షేక్‌అబ్దుల్ మజీద్, డీలర్ పఠాన్ రఫీ, మల్లవరపు చంద్రశేఖర్, పోలూరి యల్లమంద, గోనుగుంట్ల చెంచయ్య, బొక్కిసం మల్లికార్జున, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, రావెళ్ళ మధు, పఠాన్ మీరావలి పాల్గొన్నారు

తల్లుల పాత్రను గౌరవించేందుకు పోటీలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పిల్లల విద్యలో తల్లుల పాత్రను గౌరవించేందుకు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ తల్లికి వందనం పథకం 2025 కింద “పిల్లల విద్యలో తల్లి పాత్ర, సహకారం” అనే అంశంపై పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో అల్లి సురేష్ తెలిపారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ల విద్యార్థులకు చిత్రలేఖనం, గానం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు వాణి విద్యాణికేతన్ ప్రిన్సిపాల్ కెవి రమణ సహకారంతో బహుమతులు అందించారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్ ఉషారాణి, ఉపాధ్యాయుడు వెంకట దుత్తి నారాయణ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి

పజాశక్తి - మాచర్ల రూరల్

విద్యతోనే సమాజభివృద్ధి జరిగి తద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని నియోజకవర్గ టిడిపి నాయకుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలలోని నెహ్రూనగర్ ఎలిమెంటరీ స్కూల్లో హెచ్‌ఎం గాదే కిరీటి రెడ్డి రిటైర్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన ఆయన కిరిటి రెడ్డిని సన్మానించి, ప్రభుత్వం అందిస్తున్న స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. యాగంటి మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరూ చదవాలి అనేది ప్రభుత్వ లక్ష్యమని అందుకే పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెసిపి సిమెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ రమణ, ఎలక్ట్రికల్ డీజీఎం రామకోటేశ్వరరావు, నూటన్స్ కాలేజీ కరస్పాండెంట్ జొన్న శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, తిక్క కొండలు, దుర్భాగుల ప్రసాద్ రావు,గోలి వెంక టేశ్వర్లు నాసరయ్య, స్కూల్ టీచర్స్, విద్యాకమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

టిడిపి అధ్యక్షులుగా బ్రహ్మయ్య

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పెద్దకూరపాడు గ్రామానికి చెందిన ఏటుకూరి బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యంప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన పెదకూరపాడు మండల టిడిపి నాయకుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ప్రకటించింది. మూడుసార్లు కంటే ఎక్కువ కాలం పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని రాష్ట్ర పార్టీ ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అభివృద్ధిపై దృష్టి

కౌన్సిల్ సాధారణ సమావేశంలో చైర్మన్ ఎస్.కె.రఫాని

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో కొన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు టెండర్లను ఆహ్వానించామని, మరి కొన్ని వార్డుల్లో పిలవాల్సి ఉందని మున్సి పల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు. ఆయన అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం శ్రీ మిలవరపు గుండయ్యా కౌన్సి హాల్‌లో జరిగింది. కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతి మాట్లాడుతు తమ వార్డుల్లో అభివృద్ధి పనులు హర్షం వ్యక్తం చేశారు. మునిసిపల్ వైస్‌చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని మురుగునీరంతా తమ వ్యవసాయ భూముల్లోకి రాకుండా చేయాలన్నారు. ప్రధాన మురుగు కాలువల్లో సిల్టు సరిగా తీయడం లేదని ఆరోపిం చారు. కౌన్సిలర్ శ్రీ లక్ష్మి మాట్లాడు తూ విశ్వనాథ్ సెంటర్లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వార్డుకి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారని ఇంతవరకు ఇవ్వలేదని కౌన్సిలర్ వి. కోటానాయక్ అన్నారు. కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ మంచి నీటి కొత్త కుళాయిల విషయంలో ప్రజాలకు సమాధానం చెప్పలేక పోతున్నామన్నారు. పైపులైన్ లీకేజీలు ఎందుకు వస్తున్నాయని అన్నారు. కౌన్సిలర్ కునాల ప్రమీల మాట్లాడుతూ పాత విజయ బ్యాంకు పక్కన ఉన్న రోడ్డు గుంతల మయంగా ఉందని తక్షణమే బాగు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి, డిఈ రహీం మాట్లాడుతూ అమత పథకం స్కీమ్ వారికి రూ.4 కోట్లు చెల్లించాలని బాగు చేసే క్రమంలో కొన్నిచోట్ల రోడ్లు పగల గొట్టారన్నారు. షాపులకు వేలం పాటలు నిర్వహించా మన్నారు. కౌన్సిలర్ యడ్ల. ఇందిరా మాట్లాడుతూ తమ వార్డులో పనులు పెట్టలేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు.ఈ విషయమై మున్సిపల్ కమి షనర్, డి.ఈ మాట్లాడుతూ కుక్కల బెడద నివారిస్తామనీ, త్వరలోనే ఆ రెండు వార్డుల్లో పనులకు టెండర్లను పిలుస్తామన్నారు. కౌన్సిల్ అజెండాలోని 37అంశాలను చైర్మన్ ఆమోదిస్తూ సమావేశాన్ని ముగించారు.

చేపట్టిన డొంక రోడ్డు పనులు

బెల్లంకొండలో డొంక రోడ్ల పనులు

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండల కేంద్రమైన బెల్లంకొండ గ్రామపంచాయతీలో డొంక రోడ్లు నిర్మాణ పనులు సోమవారం చేపట్టారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డిపతి జ్యోతి, సముద్రం రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ నాయకత్వంలో మండల కేంద్రమైన బెల్లంకొండ బీసీ కాలనీ నుండి భారత్ గ్యాస్ గూడెం వరకు. యాదవుల బజార్‌కు వెళ్లే రహదారుల వద్ద రోడ్డు ఇరువైపులా ముళ్ళ పొదలను తొలగించి జెసిబి ద్వారా గుంతలకు మట్టి తోలించారు. రహదారి ఐదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి నోచుకోకపోవడంతో రైతులు, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరమ్మత్తులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు.

రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి -దుర్గి

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామంలో సోమవారం డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం నగేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పత్తి పంటకు రసం పీల్చే పురుగుల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. రసం పీల్చే పురుగు నివారణకు కాండం పూతకు ఇని డైక్లోవిడ్ 20 మిల్లి లీటర్ల మందును 400 మిల్లీ లీటర్ల నీటిని కలిపి పత్తి మొక్కకు బొట్టు పెట్టినట్లు పెట్టమని సూచనలు ఇచ్చారు. ఆక్సోఫనోట్ మందును 1.5 గ్రాముల మందు లీటర్ నీటిలో కలిపి, తీయ మెత్తసన్ 0.5 గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఓ అమీర్ రెడ్డి ,వి ఏ ఏ లు, కోలగుట్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

స్పందనలో మున్సిపాలిటీ కాంట్రాక్టర్ల ఫిర్యాదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మున్సిపాలిటీలో 2019 నుంచి 2024 వరకు చిలకలూరిపేట పట్టణ పరిధిలో పురపాలక సంఘానికి సంబంధించి కాంట్రాక్టర్స్ కొంతమందిలక్షల్లో, మరి కొంత మంది కోట్లల్లో పనులు చేసి బిల్లులు రాలేదని వాటి కోసం నరసరావు పేటలో కలెక్టర్‌కి స్పందనలో ఫిర్యాదులు చేశామని ప్రముఖ కాంట్రాక్టర్ గోవిందు శంకర శ్రీనివాసం అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రావడం తో బిల్లులు ఆగిపోయాయని వాటి కోసం హైకోర్టులో పిటిషన్ వేసి హైకోర్టు ద్వారా మాకు రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని హైకోర్టు ద్వారా డైరెక్షన్ తెచ్చుకున్నామన్నారు. అయిన కూడా చిలకలూరిపేట మున్సి పాలిటీ వారు బిల్లులు చేయటంలేదని పల్నాడు కలెక్టర్‌కు పిజిఆర్ ఎస్‌లో కాంట్రాక్టర్స్ వట్టెం శ్రీనివాసరావు, కాటాబత్తిని శ్రీనివాసరావు, యు.వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశామన్నారు.

గంజి వీరాస్వామికి అరుదైన గౌరవం

“భారత ప్రతిభా సేవ పురస్కారం” ప్రదానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తనపల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవ కార్యకర్త గంజి వీరాస్వామికి అరుదైన గౌరవం “భారత ప్రతిభా సేవ పురస్కారం” లభించింది. ఈ మేరకు నిస్వార్థ సేవకు, అంకితభావానికి నిదర్శనంగా నిలిచిన గంజి వీరాస్వామి కి ఒంగోలు ఏకె కె జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ లో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన భారత ప్రతిభా సేవ పురస్కారం లభించింది. రెండున్నర దశాబ్దాలుగా సమాజ సేవలో నిరంతరం కృషి చేస్తున్న వీరాస్వామి సేవలను గుర్తించిన ఎల్‌సిఈఎఫ్ ఫౌండేషన్, కూచిపూడి నాట్య సమ్మేళనం సందర్భంగా ఈ గౌరవాన్ని అందించింది. ఒంగోలులో జూన్ 29న జరిగిన వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు గంజి వీరాస్వామి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి, సమాజ శ్రేయస్సు కోసం మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా వీరాస్వామి పునరుద్ఘాటించారు. గంజి వీరాస్వామి సేవా ప్రస్థానం ఇలాగే కొనసాగాలని, మరెన్నో పురస్కారాలు అందుకోవాలని పలువురు అభినందించారు.

అధికారుల తీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి

ప్రజాశక్తి - తెనాలి

వార్డులలో జరిగే వివిధ రకాల కార్యక్రమాలపై సమాచారం ఉండదు.. ఏదైనా అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన ఉంటే సొంత ఖర్చులతో నిర్వహించా ల్సిందే.. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన ఉండదు.. హోదా చెప్పుకోవాలంటేనే సిగ్గుగా ఉంది... మరోవైపు వార్డుల్లో చేపట్టాల్సిన పనులకు టెండర్లు పిలుస్తున్నారు.. కానీ పనులు ప్రారంభించడం లేదు ప్రయోజనం ఏముంది? అంటూ కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం ఛైరపర్సన్ రాధిక అధ్యక్షతన సోమవారం జరిగింది. మొత్తం 24 అంశాలతో పొందు పరిచిన అజెండా అంశాలు చదువుతుండగా వైసిపి కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య లేచి వార్డులలో మురుగు కాలువల పూడికతీత పనులపై స్థానిక కౌన్సిలర్లకు సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు.. కౌన్సిలర్‌కు కనీస సమాచారం ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఛైర్‌పర్సన్ మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో అభివృద్ధి పనులకు టెండర్లు పిలుస్తున్నా ఏపనీ కాంట్రాక్టర్‌లు ప్రారంభించటం లేదని, అలాంటిప్పుడు టెండర్లు పిలవటం దేనికని టిడిపి కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వర రావు ప్రశ్నించారు. దీనిపై చర్చ జరగాలని ఆయన కోరారు. వెంటనే స్పందించిన ఛైర్‌సర్సన్ బిల్లుల చెల్లింపులు జాప్యం వల్ల పనులు చేసేందుకు కాంట్రాక్టర్‌లు ముందుకు రావటంలేదని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు, అధ్యక్షత వహించిన ఛైర్‌పర్సన్ రాధిక

వైస్ చైర్మన్ హోదా చెప్పుకునేందుకే సిగ్గుగా ఉంది....

సమావేశంలో వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరాలకు సంబంధించిన సమస్యను సంబంధిత ఏఈకి ఫిర్యాదు చేస్తే పది రోజులైనా స్పందించ లేదు. ఫలితంగా నా సొంత ఖర్చులతో పనిచేయంచానని చెప్పారు. సమావేశంలో తన స్థానం ముందు వైస్ చైర్మన్ అని బోర్డు పెట్టుకోవడానికి, కారుపై వైస్ చైర్మన్ అనే హోదా తగిలించుకోవడానికి తప్ప మరే ప్రయోజనం లేదని నిస్సహాయత వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఛైర్‌పర్సన్ ఎఈ సూరిబాబును ప్రశ్నించి, మరోసారి ఇలా జరకుండా చూడాలని ఆదేశించారు. వైస్ చైర్మన్2 అత్తోట నాగవేణి మాట్లాడుతూ ఇటీవల 40వ వార్డులో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారని, ఆ సమయంలో ఆయన గుర్తించి, ఆదేశించిన రెండు పనులను చేయలేదని అన్నారు. మంత్రి ఆదేశాలను కూడా లెక్కచేయరా అంటూ అధికారులు నిలదీశారు. తక్షణమే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. అజెండాలోని 24 అంశాలు అమోదిస్తు న్నట్లు ఛైర్‌పర్సన్ ప్రకటించటంతో సమావేశం ముగిసింది. సమావేశంలో ఇన్‌చార్జి కమిషనర్ లక్ష్మిపతిరావు, ఎంఈ శ్రీకాంత్, మేనేజర్ విల్సన్ జయకర్, ఆర్‌వో రాంప్రసాద్, ఎసిపి సాంబశివరావు, అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ అందజేస్తున్న దోస్త్ స్వచ్ఛంద సేవా సంస్థ

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

10వ తరగతి, ఇంటర్‌లో గత విద్యా సంవత్సరంలో అత్మధిక మార్కులు పొందిన విద్యార్థులకు దోస్త్ స్వచ్ఛంద సేవా సంస్థ సోమవారం స్కాలర్‌షిప్‌లు అందజేసింది. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నన్నపనేని నాగేశ్వరరావు, గూడూరు వెంకటరావు, జంపాల సుబ్బారావు, వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, గద్దె శ్రీనివాసులు, వల్లూరు నరసింహారావు, పర్వతనేని హర్ష, చాగర్లమూడి శ్రీనివాస్, జంపాల శివ, గద్దె రవీంద్ర, తహశీల్దార్ ఐ.సునీత, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు శోభాదేవి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

దోస్త్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జంపాల వారి కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని సభ్యులు తెలిపారు. వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు కూడా అధిక సంఖ్యలో తరలి వచ్చాని తలెఇపారు. ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల గూడవల్లి వారు 270 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సభ్యులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

209వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 209వ రోజు చేరుకున్నాయి. దీక్షలను కేసీవర్క్స్ యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలలో గొర్రెముచ్చు అన్నమ్మ, అల్లం విజయశ్రీ, ఈసారమ్మ, వై. రమాదేవి, వేము రిబ్కాలు కూర్చున్నారు. సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి. దుర్గారావు, వైస్సార్‌టియు నాయకులు శ్రీనివాసరాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎన్.సుబ్బారావు, బి.సూర్యప్రకాశరావు, షేక్ ఇస్మాయిల్, సిహెచ్.పిచ్చయ్య, ఎం.ఆశీర్వాదం, వై.సాంబశివరావు, ఎం.గురవయ్య, షేక్ బాషా, బుట్టి ఏసోబు, మహిళలు పాల్గొన్నారు. యాజమాన్యం మొండివైఖరి నశించాలని, నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కార్మికులు నినాదాలు చేశారు.

సిఆర్‌డిఎ కమిషనర్‌కి సమ్మెనోటీసు అందజేత

ప్రజాశక్తి - తుళ్లూరు

జులై 9న సార్వత్రిక సమ్మెకు సహకరించాలని నోటీసును సిఆర్‌డిఎ కమిషనర్ కె.కన్నబాబుకు సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎం.రవి, ఎం.భాగ్యరాజు సోమవారం అందజేశారు. సమ్మె నోటిసుతో పాటు రాజధాని అమరావతి నగరంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, అసెంబ్లీ, సచివాలయంలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, కార్మికులకు నిలిపివేసిన సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కమిషనర్‌కు అర్జీలు అందజేశారు. కార్మికుల సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని రవి, భాగ్యరాజు తెలిపారు.

రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తాం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రెవెన్యూ సమస్యలపై దృష్టి సారిస్తామని తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మొత్తం 11 అర్జీలు స్వీకరించినట్లు తాశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. రేషన్ కార్డు విభజన, తొలిగింపు సంబంధించి-5 సర్వే నిమిత్తం- 3, భూ వివాదాలపై-3, పంచాయతీ పరిధిలో చెరువు సమస్యపై ఒక అర్జీ వచ్చినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారానికి వేగంగా కృషిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశామన్నారు. కార్యక్రమంలో పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

నేటి ఆందోళనను జయప్రదం చేయండి : రైతు సంఘం

ప్రజాశక్తి - పెదనందిపాడు:

పెదనందిపాడు, కాకుమాను మండలాలలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నేడు జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం పెదనందిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావుతో కలిసి సోమవారం పలు గ్రామాలలో రైతులతో సమావేశాలు నిర్వహించారు. పెదనందిపాడు మండలంలోని పాలపర్రు, రాజుపాలెం, పరిటాల వారి పాలెం, అన్నారం, నాగులపాడు, కాకుమాను మండలంలోని గార్లపాడు, పెద్దివారిపాలెం, కాకుమాను, కొమ్మూరు గ్రామాల్లో పొగాకు రైతులను కలిసి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. పొగాకు పండించిన చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా, 50 కిలోమీటర్ల దూరంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. స్థానికంగా పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

పొగాకు రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

4సైట్‌ఎ హాక్ థాన్ 2025లో కేఎల్‌యు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 4 సైట్ ఎఐ అనే సంస్థతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఎపి పోలీస్ 4సైట్‌ఎ హాక్ థాన్ 2025లో కేఎల్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు ప్రథమ బహుమతిని సాధించారని మల్టీ డిసిప్లెనరీ డిపార్ట్ మెంట్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూషిప్ (ఎండిఐ అండ్ ఇ) విభాగం డైరెక్టర్ డాక్టర్ నరసింహరాజు సోమవారం నాడు ఒక ప్రకనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండీఐ అండ్ ఇ విభాగం, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంకుబేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూషిప్ (సిఐఐఇ) విభాగాల ఆధ్వర్యంలో ఎఐ డిఎస్ హానర్స్ బి టెక్ ద్వితీయ సంవత్సరం ఇన్నోవేషన్ కోర్సు అభ్యసిస్తున్న వేదానంద ప్రణీల్ తన బృందంతో కలిసి ఈ ప్రతిష్టాత్మక పోటీలో పాల్గొని విజేతగా నిలిచారని తెలిపారు. ఈ పోటీలో సుమార్ 150కి పైగా బృందాలు (అకడమిక్, ఇండస్ట్రీ కలిపి) పాల్గనగా, 60 బృందాలు తుది జాబితాలోకి ఎంపికయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్‌ఎస్.ప్రసాద్, ఆచార్యులు వేదానంద ప్రణీల్ బృందానికి అభినందనలు తెలిపారు.

ప్రథమ బహుమతి అందుకున్న కెఎల్‌యు విద్యార్థులు

లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కొల్లిపర

లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కొల్లిపర మండల పరిధిలోని విత్తనాలు షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా లైసెన్సు లేకుండా వితనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వరి మొలక శాతం పరీక్ష చేసేందుకు శాంపిల్స్‌ను తీసి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ప్రధాని మంత్రి ఫసల్ భీమా కింద వరి, మినుము పంటలులకు ఇన్స్యూరెన్స్ చేసుకునేందుకు అవకాశం కల్పించామని, రైతులందరూ ఈ అవకాశాన్ని సంద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కౌలు రైతులు తప్పని సరిగా సిసిఆర్‌సి (కౌలు రైతు కార్డ్) తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు రావాలన్న కౌలు కార్డ్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

విత్తనాల షాపులను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి

స్వరూపరాణి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

స్వరూపరాణికి ఘన సన్మానం

ప్రజాశక్తి - తాడేపల్లి

ఉద్యోగస్తులకు ఉద్యోగ విరమణ సహజ మనీ తాడేపల్లి కె.వి.రెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి చెప్పారు. సోమవారం ఉద్యోగ విరమణ చేయుచున్న డిఎల్ స్వరూప రాణి బయాలజీ ఉపాధ్యాయునికిసన్మాన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటిదాకా విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దడంలో బహుముఖ పాత్ర వహించిన ఉపాధ్యాయురాలు స్వరూప్ రాణి ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.



తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

మీడియాపై దాడికి ఖండన

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

మహాన్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం తాడేపల్లి తహశీల్దార్ డి.సీతారామయ్యకు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జొన్నా వెంకటేష్, తక్కెళ్ళ పాటి నాగిరెడ్డి మాట్లాడుతూ మీడియాపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. మీడియా సంస్థపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో తాడేపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కటికల కమల్ కుమార్, కోశాధికారి పామర్తి సుబ్రమణ్యం, సభ్యులు తాడిబోయిన నాగేశ్వరరావు, శిరందాసు శ్రీనివాసరావు, తుడిమెల్ల రాంబాబు, పానేం ప్రదీప్, సురేష్ ఉన్నారు.

విద్యాహక్కు చట్టం రెండో విడత ఉచిత సీట్లు 340 కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి ప్రకారం జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత సీట్లకు రెండో విడతగా జిల్లాకు 340 సీట్లు కేటాయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక ఒక ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులకు జులై 2వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అడ్మిషన్లు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. మండల విద్యాశాఖ అధికారులు కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి విద్యార్థి అడ్మిషన్ పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం అయినా ఏ విద్యార్థికీ ప్రవేశం నిరాకరించకూడదన్నారు. ఏ పాఠశాల అయినా అడ్మిషన్ నిరాకరిస్తే ఎంఇఒ కార్యాలయంలో రాతపూర్వక ఫిర్యాదు అందచేయాలన్నారు. ప్రవేశం కోసం ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న రాజశేఖర్

9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్

సిపిడిసిఎల్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక చట్టాల రక్షణ కోసం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో విద్యుత్ రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జల్లెడ రాజశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపీ సీపీడీసీఎల్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం జి.నాగరాజు అధ్యక్షతన జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు కంకణం కట్టుకున్నాయన్నారు. దానిలో భాగంగానే స్మార్ట్ మీటర్లు తీసుకురావటం, ఉన్నటువంటి ఉద్యోగాలను కుదించడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రారంభించిన స్మార్ట్ మీటర్లను ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు.కార్మికుల వేతనాలలో వ్యత్యాసాలు ఉన్నాయని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2022 పిఆర్‌సి సందర్భంగా కార్మికులకు చెల్లించాల్సిన అరియర్స్ చెల్లించాలని ఆయా సమస్యల పరిష్కారానికి ఆగస్టు 8న చలో విద్యుత్‌సౌధ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యుత్‌రంగ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు, బిల్లు కలెక్షన్ ఏజెంట్లు, మీటర్ రీడర్లు స్మార్ట్ మీటర్ల వల్ల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు భవిష్యత్తులో ప్రజల కోసం ఉద్యోగ కార్మికుల కోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక.. : సిపీడీసీఎల్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పులి అనిల్‌కుమార్, జి.నాగరాజు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా విజయరావు, పవన్, మురికిపూడి రవికుమార్, తోకల వర్మ, బొర్రా సురేష్, సాంబయ్య, సిహెచ్ నాగ వంశీ, రాజశేఖర్, పూర్ణచంద్రరావు, కే రాంబాబు, తిరుపతిరావు లతోపాటు 16 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు

కోనో కార్పస్‌పై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రొఫెసర్ బయ్యపురెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లో కోనో కార్పస్ మొక్కలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అత్యధిక ఆక్సిజన్‌ను అందించే మొక్క కోనో కార్పస్ అని ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం గుంటూరులోని సంస్థ హాలులో కోనో కార్పస్ మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు.ఈ చర్చాగోష్టిలో కోనోకార్పస్ మొక్కల పరిశోధకులు, ఏఎన్‌యు వక్షశాస్త్ర ఆచార్యులు బయ్యపు మాట్లాడుతూ ప్రపంచంలో 80 దేశాలకుపైగా విస్తరించిన కోనో కార్పస్ అత్యధిక కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని, అత్యధికంగా ఆక్సిజన్ అందిస్తూ వాయు కాలుష్యాన్ని, ధ్వని కాలుష్యాన్ని నివారించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎలాంటి నిర్వహణ వ్యయం లేకుండా వేగంగా పెరుగుతూ పచ్చదనాన్ని అందిస్తుందని, కలుషితమైన నేలలోని భారీ లోహాలను గ్రహిస్తుందని, నేల పునరుద్ధరణకు తోడ్పడుతుందని, నీటి శుద్ధికరణకు సహాయ పడుతుందని వివరించారు.అలాగే పారిశ్రామిక కాలుష్యాన్ని, వాహన కాలుష్యాన్ని సమర్థవంతంగా నిరోధించ గలదన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న కోనో కార్పస్ మొక్కను విదేశీ మొక్క అని నిర్లక్ష్యం చేయటం తగదన్నారు. కోనోకార్పస్ పుప్పొడి ద్వారా అలర్జీ సమస్యలు వస్తాయనే ప్రచారం అపోహలు తప్ప ఎక్కడ ఆధారాలు లేవన్నారు. అలర్జీలు వ్యక్తిగతమని, కొందరికి వేర్వేరు పదార్థాల వల్ల అలర్జీలు వస్తాయని చెప్పారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ మొక్కల మాఫియా గత 70 సంవత్సరాలుగా వేలాది కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నారని, రాష్ట్రంలో కోనోకార్పస్ మొక్కలు వారి దోపిడీకి అడ్డంగా ఉన్నాయని, దీంతో అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. సమాజానికి, పర్యావరణానికి తోడ్పడే కోనో కార్పస్ మొక్కలను కాపాడుకోవడం వక్ష ప్రేమికుల అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వక్ష ప్రేమికుడు ప్రొఫెసర్ యేళ్ళ రత్తయ్య, జీవశాస్త్ర నిపుణులు జి. గోపాలకృష్ణ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయరెడ్డి, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కె.వినయ్‌కుమార్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణ రెడ్డి, జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం కార్యదర్శి అవధానుల హరి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు దళిత విద్యార్థినుల విన్నపం

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 260 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఇన్ చార్జి కలెక్టర్ ఏ.బార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్.ఓ ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాస రావు ప్రజల నుండి 260 పిర్యాదులను స్వీకరించారు.

స్టాల్ గరల్స్‌లో హాస్టల్‌ను కొనసాగించాలి..

స్టాల్ గరల్స్‌లోనే వసతిగృహాన్ని కొనసాగించాలని కోరుతూ విద్యార్థులు గుంటూరు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థినులు సూదర ప్రాంతాల నుండి నగరంపాలెంలోని స్టాల్ గరల్స్ హాస్టల్‌లో ఉంటూ 150 మంది చదువుకుంటున్నామని, ప్రస్తుతం వసతి గృహాన్ని కూల్చివేయటంతో తమకు వసతిగృహం లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పారు.దీంతో కేవలం 10 మంది మాత్రమే స్కూల్‌కు వస్తున్నారన్నారు. వేరేచోట వసతి కల్పిస్తామని చెబుతున్నారని, కానీ స్టాల్ గరల్స్‌లోనే హాస్టల్ ఉంటే అక్కడే స్కూల్ ఉంటుందని కాబట్టి తమకు భద్రత ఉంటుందన్నారు. కావున అధికారులు స్పందించి స్టాల్ గరల్స్‌లో వసతి కల్పించాలని కోరారు. కాగా గ్రీవెన్స్‌కు వచ్చిన విద్యార్థినులను విద్యాశాఖ అధికారి ఒకరు బెదిరించే ప్రయత్నం చేశారు. ముందు తమ వద్దకు రాకుండా

గ్రీవెన్స్‌కు ఎందుకు వచ్చారని విద్యార్థులపై అసహనం వ్యక్తం చేయటం గమనార్హం.

బతుకు బండికి అనుమతి కోరిన బాలుడు

స్పందించిన కలెక్టర్

జిజిహెచ్ ఎదుట కుటుంబ పోషణ కోసం తమ టిఫిన్ బండిని కొనసాగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని బాలుడు అస్వంత్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు అర్జీ అందచే శారు. జిజిహెచ్ వద్ద ఇటీవల అధికా రులు టిఫిన్ బండ్లు తొలగించారని, తర్వాత కొందరు మళ్లీ పెట్టుకు న్నారని, తమ బండిని మాత్రం తిరిగి పెట్టుకోనివ్వట్లేదని తెలిపాడు. ఇదే విషయంపై మా అమ్మ అధికారులకు అనేకసార్లు విన్నవించి ఒదన్నారు. నాకు గుండె సమస్య ఉందని, ప్రతి నెలా మందుకు రూ.10వేలు ఖర్చు అవుతా యన్నారు. కావున తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరాడు.

ప్రజాశక్తి-గుంటూరు : జిజిహెచ్ రైల్వే స్టేషన్ వైపు ఉన్న తమ తల్లి

అలవాల రాధిక టిఫిన్ బండిని తొలగించారని, తమ కుంటుంబానికి ఆదరవుగా ఉన్న టిఫిన్ బండిని అక్కడే పెట్టుకునేలా అవకాశం కల్పించాలని సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మికి బాలుడు యశ్వంత్ ఇచ్చిన అర్జీపై కలెక్టర్ ఆదేశాల మేరకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు వెంటనే చర్యలు తీసుకున్నారు. యశ్వంత్ అర్జీ మేరకు తన తల్లి రాధిక టిఫిన్ బండిని రైల్వే స్టేషన్ గేటు ఎదురు పెట్టుకోవడానికి పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలు తీసుకున్నారని కమిషనర్ తెలియజేస్తూ, భవిష్యత్‌లో కూడా తన బండి తొలగించకుండా పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

కోవిడ్ సమయంలో రవాణా బిల్లులు చెల్లించాలి..

కోవిడ్ మూడో దశలో కోవిడ్ సోకిన వారి శాంపిల్స్‌ను మెడికల్ కాలేజిలో అప్పగించటానికి నియమించుకున్న టాటా మ్యాజిక్ వాహనాలకు రవాణా ఖర్చులు చెల్లించాలని కోరుతూ పెదకాకా నికి చెందిన చెన్నం రామకృష్ణ రావు, అనిశెట్టి విజయ్ కుమార్, జి.నవీన్‌కుమార్, జి.శ్రీను, ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ నాయకులు ఎన్.శివాజీ గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. మా వద్ద 7 టాటా మ్యాజిక్ వాహనాలు రోజుకి ఆయిల్ ప్రభుత్వం వారు కట్టించుకునే విధంగా కొంత కిరాయి మాట్లాడినట్లు తెలిపారు. మూడు నెలలు మేము వాహనాలు తిప్పామని, వాటికి సంబంధించిన బిల్లులు ఇంత వరకూ ఇవ్వలేదని తెలిపారు. డిఎంహెచ్ఒ కార్యాలయంలో అడుగుతుంటే ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేదని చెబుతున్నారన్నారు. కావున బిల్లులు మంజూరు చేయాలని కోరారు

తాకట్టులో ఉన్న భూమిని కాజేసేందుకు కుట్ర..



తాకట్టులో ఉన్న తమ పొలాన్ని విడిపించాలని కోరుతూ చెందిన వెంగళాయపాలెంకు చెందిన చీలి రామారావు, భాగ్యలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. 2006లో నల్లపాడుకు చెందిన చల్లా శ్రీనివాసరెడ్డికి తమ భూమి 46 సెంట్లు తాకట్టు పెట్టి రూ.5 లక్షలు తీసుకొని మాజీ ఎమ్మెల్యే చల్లా కృష్ణారెడ్డికి ఇచ్చామని, తర్వాత తాకట్టు నుండి భూమిని విడిపించుకుందాని ఎన్నిసార్లు కలిసినా శ్రీనివాసరెడ్డి భూమిని ఇవ్వట్లేదన్నారు. భూమి ఇవ్వకపోగా మధ్యవర్తిగా ఉన్న భవనం బ్రహ్మారెడ్డితో కలిసి తమపై దౌర్జన్యం చేస్తున్నాడని, కులం పేరుతో దూషిస్తున్నాడని వాపోయారు. వడ్డీతో సహా డబ్బు ఇవ్వటానికి మేము సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా భూమి ఇచ్చేది లేదని చెబుతున్నాడన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.

గుంటూరు ఛానల్‌కు మరమ్మతులు చేపట్టాలి..

లక్షల మందికి తాగునీరు, సాగునీరు అందిస్తున్న గుంటూరు ఛానల్‌కు వెంటనే రమ్మతులు చేపట్టి గుర్రపు డెక్క తొలగించాలని సిపిఎం ఆధ్వరంలో రైతులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. గుర్రపు డెక్క పేరుకు పోవటం వల్ల నీరు సక్రమంగా పారట్లేదని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ తెలిపారు. అదే విధంగా కాల్వ కట్టలు అనేక చోట్ల కోతకు గురయ్యాయన్నారు. పెదకాకాని నుండి గోళ్లమూడి వేళ్లే రోడ్డు కాల్వ లాకులు తప్పు పట్టి శిధిలావస్థకు చేరాయన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో కౌలు రైతు సంఘం నాయకులు ఎస్.నీలాంబరం, రైతులు దారం భవానీ శంకర్, ఆలపాటి రాము, పి.సాంబయ్య ఉన్నారు.

పొలాలకు వెళ్లే డొంకను ఆక్రమించి, మురుగునీరు మళ్లించారు...

నారా కోడూరు వద్ద సెయింట్ మేరిస్ ఇంజినీరింగ్ కాలేజి వారు పొలాలకు వెళ్లే డొంకను ఆక్రమించి, మురు గునీరు మళ్లించటం వల్ల పొలాల రాకపోకలు సాగించటానికి అవకాశం లేకుండా పోయిందని గ్రామస్తులు అర్జీ అందచేశారు. కాలేజిలోని మురుగునీరు, హాస్టల్‌లో ఉపయోగించిన నీరు మొత్తం డ్రైన్‌లోకి మళ్లించారన్నారు. దీంతో మోకాళ్ల లోతు మురుగు చేరి పొలాలకు వెళ్లలేకపోతున్నామన్నారు. ఇది సరికాదని యాజమాన్యం వారిని అనేక సార్లు అడిగితే రైతులపై దౌర్జన్యం చేస్తున్నారని, ఈ పొలాలు మాకు అమ్మేయాలని చెబుతున్నారన్నారు. కానీ ఈ పొలాలే మాకు జీవనాధారం అని, కావున పొలాలకు రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో చేబ్రోలు టిడిపి మండలాధ్యక్షులు మైలా వెంకటరామరాజు, తెలగా గోపి, రైతులు ఉన్నారు.

ఉపాధి హామీలో అవినీతిపై విచారణ జరిపించాలి

ఉపాధి హామీ పథకంలో అవినీతిపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని తదితర డిమాండ్లతో వైసిపి పంచాయితీరాజ్ విభాగం ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులు గ్రామ పంచాయతీల ద్వారానే జరపాలని, కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, సర్పంచ్‌లకు తల్లికి వందనం వర్తింప చేయాలని, కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1150 కోట్లు స్థానిక సంస్థలకు తక్షణమే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. అర్జీ ఇచ్చిన వారిలో వైసిపి పి.ఆర్.విభాగం అధ్యక్షులు దాసరి రాజు, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గ అధ్యక్షులు రాంజీ అంబేద్కర్, వెంకట రామిరెడ్డి తదితరులున్నారు.